ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక
సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 270 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం, జనవరి 9 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# కవిత పెట్టిన కుటుంబ అవినీతి కుంపటితో...
# బిఆర్ఎస్‌లో ఉక్కపోత

### కెసిఆర్ మౌనం వ్యూహాత్మకమా..!
### శీతాకాలంలో వేడి పుట్టిస్తున్న తెలంగాణ రాజకీయాలు
### పార్టీని చీల్చే ఎత్తుల్లో వైరి వర్గాలు!




**హైదరాబాద్, జనవరి 8 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఒకప్పుడు అజేయ శక్తిగా పరిగణించబడింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో ఓటమి తర్వాత పార్టీలో అంతర్గత సమస్యలు తలెత్తాయి. కానీ 2025లో ఈ సమస్యలు కుటుంబంలో తారా స్థాయి చేరుకుని, పార్టీని కుదిపేస్తున్నాయి. పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు (కెసిఆర్) కుటుంబ సభ్యుల మధ్య జరుగుతున్న కుమ్ములాట ఇప్పుడు బహిరంగ రణ క్షేత్రంగా మారింది. కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఆమె ఆమె కుటుంబ సభ్యులు టి. హరీశ్ రావు, జోగినపల్లి సంతోష్ కుమార్ లపై అవినీతి ఆరోపణలు చేసి, పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత కొత్త కార్యాచరణ చేపట్టారు. కుటుంబంపై ప్రత్యక్షంగా బహిరంగ ఆరోపణలు గుప్పిస్తూ ఓ రకంగా యుద్ధాన్ని ప్రకటించారు. ఈ పరిణామాలు పార్టీని ఎంతగానో దెబ్బతీశాయి. పార్టీ లో కుంపటి పెట్టింది కూతురే కాబట్టి పార్టీ నుంచి సస్పెండ్ చేసి కెసిఆర్ మౌనంగా ఉన్నారు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 2023లో బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత పార్టీలో అసంతృప్తి పెరిగింది. 2024లో కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయి, నెలల పాటు జైలులో గడిపారు. బెయిల్ పై విడుదలైన తర్వాత, కవిత తన తండ్రి కెసిఆర్ కు ఒక లేఖ రాసి, పార్టీలో అవినీతి, నాయకత్వ లోపాల గురించి ప్రశ్నించారు.

ఆమె పార్టీలో ఇంచార్జ్ లను మార్చకపోవడం, బీజేపీపై మృదువుగా వ్యవహరించడం వంటి విషయాలు ఎత్తిచూపారు. తరువాత సెప్టెంబర్ 2025లో విషయం మరింత తీవ్రతరమైంది. కవిత తన బంధువులైన హరీశ్ రావు, సంతోష్ రావులపై కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలు చేశారు. ఈ ప్రాజెక్టు కారణంగా కెసిఆర్ పై ఆరోపణలు రావడానికి వీరే కారణమని ఆమె తీవ్ర స్వరంతో ఆరోపించారు. దీంతో కెసిఆర్ ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. జనవరి 2026లో కవిత తెలంగాణ జాగృతి పేరుతో కొత్త పార్టీ ప్రకటించి, బీఆర్ఎస్ పాలన లో అవినీతి జరిగిందని, తనను అవమానకరమైన రీతిలో పార్టీ నుండి గెంటివేశారని ఆమె ఆరోపించారు. కవిత హరీశ్ రావు, సిద్దిపేటను టార్గెట్ చేస్తూ, అవినీతిపై కొత్త పార్టీతో పోరాడతానని ఘంటాపథంగా చెప్పారు. ఈ కుమ్ములాటలు కెసిఆర్ కుమారుడు కెటి రామారావు (కెటిఆర్)ను కూడా ప్రభావితం చేశాయి. కవిత ఆరోపణలు కెటిఆర్, హరీశ్ రావులపైనే ఎక్కువగా ఉన్నాయి. పార్టీలో భవిష్యత్ నాయకత్వం కోసం ఈ ముగ్గురి మధ్య పోటీ ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

పార్టీ లో కుంపటి పెట్టింది ఎవరు అనే ప్రశ్నకు సూటిగా సమాధానం కవిత ఎపిసోడ్ అనేది నిర్వివాదాంశం. ఆమె బహిరంగంగా ఆరోపణలు చేసి, కుటుంబ రహస్యాలను బయటపెట్టారు. కానీ ఇది ఒక్కరి తప్పు కాదు. కవిత అంటున్నారు: నా చుట్టాలు నన్ను టార్గెట్ చేసి, అవమానించారు. పార్టీలో నా కార్యక్రమాలకు సపోర్ట్ లేదు, అరెస్ట్ సమయంలో కూడా పార్టీ అండగా నిలబడలేదు. ఇది వాస్తవమే అయితే, కుటుంబంలోని మిగతా సభ్యులు (కెటిఆర్, హరీశ్ రావు) కవితను పార్టీలో అడ్డు తప్పించడానికి ప్రయత్నించారని అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు కూడా కెసిఆర్ ను విమర్శిస్తూ, కెసిఆర్ తన ..మిగతా 2లో



### పేదలపై కక్షతో
# ఉపాధి పథకం రద్దు

### పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ
### అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు
### ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు
### కార్యకర్తలకు సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

**హైదరాబాద్, జనవరి 8 (ప్రభాత ఉదయం)**

పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిదని అన్నారు. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక ..మిగతా 2లో

# మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు



## కేసీఆర్‌కు మేడారం జాతర ఆహ్వాన పత్రిక

**గజ్వేల్, హైదరాబాద్, జనవరి 8 (ప్రభాత ఉదయం)**

ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. మేడారం ప్రసాదం అందజేసి.. మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న జాతరను సందర్శించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా.. తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి.. సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కేసీఆర్ దంపతులు ఇచ్చిన తేనీటి విందు స్వీకరించిన మంత్రులు.. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత, ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆహ్వానం పలికారు.



### జన గణనకు
# నోటిఫికేషన్
### ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు

**న్యూఢిల్లీ, జనవరి 8 (ప్రభాత ఉదయం)**

దేశవ్యాప్తంగా జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జనగణన తొలి దశగా ఇళ్ల గణన ప్రక్రియను చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమై, సెప్టెంబర్ 30వ తేదీతో ఈ ప్రక్రియ ముగియనుంది. దేశంలోని ప్రతి రాష్ట్రం, ..మిగతా 2లో




### భారత్‌పై 500 శాతం
# టారిఫ్‌లు
### కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్..!

**న్యూఢిల్లీ, జనవరి 8 (ప్రభాత ఉదయం)**

ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ద్వైపాక్షిక ఆంక్షల బిల్లుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఒకవేళ ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం వరకు సుంకాలు విధించేందుకు ట్రంప్‌నకు అధికారం లభిస్తుంది. ఈ బిల్లుకు సంబంధించి రిపబ్లికన్ సెనెటర్ లిండ్జీ గ్రాహమ్ ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టు చర్చనీయాంశమైంది. ట్రంప్ తో భేటీ అయ్యి పలు కీలక అంశాలపై చర్చలు జరిపినట్లు గ్రాహమ్ తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనున్నట్లు వెల్లడించారు. రష్యా నుంచి చమురు శాతం ...మిగతా 2లో

# దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చెయ్
## కేటీఆర్‌కు పొంగులేటి సవాల్

### ఖమ్మం జిల్లాలో గెలవడం మీ నాన్న వల్లే కాలేదని ఎద్దేవా
### ఇంట్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని వ్యాఖ్య




**హైదరాబాద్, జనవరి 8 (ప్రభాత ఉదయం)**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఛాలెంజ్ విసిరారు. దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చేయాలని సవాల్ చేశారు. జిల్లా పర్యటనకు వచ్చి గొప్పలు చెప్పడం మానుకోవాలని చెప్పారు. కేటీఆర్ నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనపై పొంగులేటి స్పందిస్తూ కేటీఆర్ పై విమర్శలు గుప్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గెలవడం మీ నాన్న తరం కాలేదు... నీ వల్ల ఏమవుతుందని అని అన్నారు. ముందు మీ ఇంట్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఎద్దేవా చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రభుత్వాన్ని ..మిగతా 2లో



### రెండు లక్షల ఉద్యోగాల హామీ
# ఏమయ్యింది
### మరోమారు రేవంత్‌పై కెటిఆర్ ధ్వజం

**హైదరాబాద్, జనవరి 8 (ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ భవన్‌లో శేరిలింగపల్లి నియోకవర్గానికి చెందిన పలువురు నాయకులు వివిధ పార్టీల నుంచి వచ్చి బీఆర్ఎస్‌లో ..మిగతా 2లో

# ‘వీబీ- జీ రామ్ జీ’తో ఎంతో మేలు

### ఉపాధి హామీ కూలీలకు 125 రోజుల పనిదినాలు

### పథకం అమల్లో జవాబుదారీతనం, పారదర్శకత



గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి8(ప్రభాత ఉదయం)వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)’ (‘వీబీ- జీ రామ్ జీ’)తో ఉపాధికి మరింత గ్యారంటీ లభిస్తుందని బీజేపీ నాయకులు బలిగెరా శివారెడ్డి అన్నారు. గురువారం కేటిదొడ్డి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు జి.శ్రీపాదరెడ్డి ఆధ్వర్యంలో వీబీ-జీ రామ్ జీ’ పథకంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వికసిత్ భారత్-2047 మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా, ఆధునిక గ్రామీణ అవసరాలకు తగినట్లుగా పాత పథకంలో మార్పులు చేసి ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయటానికి సిద్ధంగా ఉన్న కూలీలకు ఈ చట్టం ద్వారా సంవత్సరంలో 125 రోజులు ఉపాధికి హామీ ఇస్తుందన్నారు. దీని ద్వారా వారి ఆదాయాన్ని 25 శాతం పెంచుతుందన్నారు. ఉపాధికి హామీ ఇవ్వటం ద్వారా కరువు కారణంగా ఏర్పడే ప్రజల వలసలను నివారిస్తుందన్నారు. వీబీ జీ రామ్ జీ చట్టం గురించి గ్రామీణ ప్రాంతాల్లో గందరగోళాన్ని సృష్టించడానికి సామాన్య ప్రజలకు తప్పుదోవ పట్టించడానికి కాంగ్రెస్ మరియు ఇతర పత్రిపక్ష పార్టీలు ప్రయత్నిస్తున్నాయని మండిపడారు. గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలను పెంచే ఈ పథకం పై విపక్షాలు విషం చిమ్మడం దురదృష్టకరం అని రాజకీయ కారణాల వల్ల కాంగ్రెస్ పార్టీ, వారి మిత్ర పక్షాలు సృష్టిస్తున్న అపోహాలను నమ్మవద్దని తెలియచేశారు.గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం మరియు రామరాజ్యం అనే ఆశయాల కలయికతోనే కేంద్ర ప్రభుత్వం వీబీజీ రామ్ జీ కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ పథకంలో రామ్ అనే పేరు ఉండటం చూసి కాంగ్రెస్ పార్టీ అనవసరంగా రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు రామ నామం పట్ల విద్వేషం మానుకుని, పేదల కోసం జరుగుతున్న ఈ అభివృద్ధిని ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఉమిత్యల చిన్న కర్రెప్ప, తిమ్మప్ప, ముంగిలి వేరేశ్, దేవేందర్ రెడ్డి, కృష్ణకాంత్, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.



### పేదలపై కక్షతో

# ఉపాధి పథకం రద్దు

మొదటి పేజీ తరువాయి...

మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు.ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ-అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో 66 శాతంపైగా కాంగ్రెస్ గెలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలవాలని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడినవాడు ఎప్పుడూ నష్టపోడని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులంతా కష్టపడి పైకొచ్చినవారేనని, పార్టీ అవకాశం ఇస్తే తనతోపాటు ఎవరికైనా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.

# దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చెయ్

మొదటి పేజీ తరువాయి...



పడగొట్టేందుకు ప్రయత్నించారని పొంగులేటి మండిపడ్డారు. ప్రభుత్వం జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ పవర్ ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. కేటీఆర్ మతి భ్రమించి రాహుల్ గాంధీ, గాంధీ కుటుంబంపై మాట్లాడుతున్నారని, సూర్యుడి పైకి ఉమ్మితే అది తిరిగి తన ముఖం మీదే పడుతుందని గమనించాలని అన్నారు. అవినీతి, దోపిడీలకు పేటెంట్‌గా ఉన్న కల్వకుంట్ల ఫ్యామిలీ గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఛాలెంజ్ విసిరారు. దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చేయాలని సవాల్ చేశారు. జిల్లా పర్యటనకు వచ్చి గొప్పలు చెప్పడం మానుకోవాలని చెప్పారు. కేటీఆర్ నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనపై పొంగులేటి స్పందిస్తూ కేటీఆర్ పై విమర్శలు గుప్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గెలవడం మీ నాన్న తరం కాలేదు... నీ వల్ల ఏమవుతుందని అని అన్నారు. ముందు మీ ఇంట్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఎద్దేవా చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించారని పొంగులేటి మండిపడ్డారు. ప్రభుత్వం జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ పవర్ ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. కేటీఆర్ మతి భ్రమించి రాహుల్ గాంధీ, గాంధీ కుటుంబంపై మాట్లాడుతున్నారని, సూర్యుడి పైకి ఉమ్మితే అది తిరిగి తన ముఖం మీదే పడుతుందని గమనించాలని అన్నారు. అవినీతి, దోపిడీలకు పేటెంట్‌గా ఉన్న కల్వకుంట్ల ఫ్యామిలీ గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం సరికాదని మండిపడ్డారు.

జాతీయ నాయకుడిని విమర్శిస్తే తాను కూడా జాతీయ నాయకుడినవుతానని తాపత్రయపడటంలో తప్పులేదు కానీ ఆశకు హద్దు ఉండాలని అన్నారు. ఎన్నికల్లో వరుసగా దెబ్బలు తిన్నా బుద్ధి తెచ్చుకోకుండా అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. “మీరు రెఫరెండం అని చెప్పిన ఎన్నికల్లోనే ప్రజలు గూబ గుయ్యిమనిపించారు. జూబ్లీహిల్స్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. ఇప్పుడు రాబోయే మున్సిపల్ ఎన్నికలను సెమీ ఫైనల్స్ అంటున్నారు... దేనికి సెమీ ఫైనల్?“ అంటూ ప్రశ్నించారు.



### కేజీబీవీ పాఠశాలను

# సందర్శించిన డీఈవో

కేటిదొడ్డి, జనవరి 8(ప్రభాత ఉదయం) పదో తరగతి, ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి సూచించారు. గురువారం కేటిదొడ్డి కేజీబీవీ పాఠశాల , జూనియర్ కళాశాలను ఆమె అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులతో సంభాషించి విద్యాబోధన, పరీక్షలకు సిద్ధమవుతున్న తీరును పరిశీలించారు. సబ్జెక్టులలో ముఖ్యమైన టాపిక్స్ గురించి పరీక్షలకు ఎలా సిద్ధం కావాలని సూచనలు చేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించాలని, పరీక్షల సమయంలో ఉపాధ్యాయులందరూ కూడా అందుబాటులో ఉంటూ నాణ్యమైన విద్యను అందేవిధంగా చూడాలన్నారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి హంపయ్య, కేజీబీవీ ఉపాధ్యాయులు,సిబ్బంది ఉన్నారు.

# భారత్‌పై 500 శాతం టారిఫ్‌లు

మొదటి పేజీ తరువాయి...

టారిఫ్‌లు వేసే అధికారం యూఎస్‌కు లభిస్తుందన్నారు. ఈ బిల్లుపై త్వరితగతిన ముందుకుసాగుతామని తెలిపారు. యుద్ధం ఆపేందుకు సిద్ధమంటూ పుతిన్ మాటలు చెబుతూనే అమాయకులను చంపుతున్నారని గ్రాహమ్ మండిపడ్డారు

కొనుగోలు చేస్తూ.. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తోన్న రక్తపాతానికి భారత్, చైనా, బ్రెజిల్ పరోక్షంగా నిధులు సమకూరుస్తున్నాయని గ్రాహమ్ ఆరోపించారు. ఇకపై ఆ దేశాలు మాస్కో చమురు కొనుగోలు చేయకుండా ఈ బిల్లు అడ్డుకుంటుందన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత రష్యాపై విధించిన ఆంక్షలను ఉల్లంఘించే దేశాలపై 500

#### కొలంబియాపై మారిన ట్రంప్ స్వరం.. గుస్తావోతో భేటీకి సిద్ధమని ప్రకటన

రష్యా చమురు కొనుగోలుదారుల్లో చైనా మొదటి స్థానంలో ఉండగా.. భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ చమురు కొనుగోళ్లపై ట్రంప్ మొదటినుంచి ఆగ్రహంతో ఉన్నారు. ఈ కారణంతోనే గతేడాది భారత దిగుమతులపై ట్రంప్ అదనపు సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్‌లు 50 శాతానికి చేరాయి. మరోవైపు.. వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత్- అమెరికా మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గమనార్హం.

### రెండు లక్షల ఉద్యోగాల హామీ

# ఏమయ్యింది

మొదటి పేజీ తరువాయి...

చేరారు. కేటీఆర్ వారికి స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామీని కూడా ఈ రేవంత్ సర్కారు నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడి పోయినయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఇయ్యకుండా నిరుద్యోగులను మోసం చేసింద్రని ఆరోపించారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని కేటీఆర్ చెప్పారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్‌లో, ఇవాళ అశోక్‌నగర్‌లో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. జాబ్ నోటిఫికేషన్‌లు ఎక్కడ రాహుల్‌గాంధీ అని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో చాకుల్లాంటి కుర్రోళ్లను అభ్యర్థులుగా నిలబెడుతామని, గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

### కవిత పెట్టిన కుటుంబ అవినీతి కుంపటితో...

# బిఆర్ఎస్‌లో ఉక్కపోత

మొదటి పేజీ తరువాయి...

కుటుంబ పంచాయతీలు కూడా పరిష్కారం చేయలేకపోతున్నారు విమర్శించారు. ఇదే విషయాన్ని కాస్త విమర్శనాత్మకంగా గమనిస్తే ఇది బీఆర్ఎస్ ను కుటుంబ పార్టీగా మార్చిన కెసిఆర్ తప్పుగా భావించవచ్చు. పార్టీ స్థాపన నుంచి కుటుంబ సభ్యులకే కీలక పదవులు ఇవ్వడం వల్ల ఇలాంటి కుమ్ములాటలు అనివార్యమయ్యాయి. 2023 ఓటమి తర్వాత పార్టీని తిరిగి పునర్నిర్మాణం చేయకుండా, కుటుంబ సభ్యుల మధ్య ఆశావాద పోటీలకు అవకాశమివ్వడం కెసిఆర్ వైఫల్యం.కెసిఆర్ మౌనం ఎందుకు వహిస్తున్నారు అనే చర్చ ఆ పార్టీ శ్రేణుల్లో పెద్ద ఎత్తున నడుస్తోంది. కెసిఆర్ ఈ వివాదంపై మౌనంగా ఉండటం ఆశ్చర్యకరం కాదు. ఆయన ఎప్పుడూ వ్యూహాత్మక మౌనాన్ని అస్త్రంగా ఉపయోగించారు. కానీ ఇక్కడ విషయం కుటుంబమే కావడంతో, ఆయన మౌనం పార్టీకి మరింత హానికరంగా మారిందనడంలో ఎలాంటి సందేహమూ లేదని విశ్లేషకులు అంటున్నారు. కెసిఆర్ పార్టీని

కాపాడుకునేందుకు కవితను సస్పెండ్ చేసి, మిగతా కుటుంబ సభ్యులను (కెటిఆర్, హరీశ్ రావు)రక్షించాలనుకున్నారు. కానీ ఇది పార్టీని మరింత బలహీనం చేస్తూనే ఉంది. కెసిఆర్ మౌనం వల్ల పార్టీ క్యాడర్ మనోధైర్యం కోల్పోతున్నారు. బహుశా ఆయన ఆరోగ్య సమస్యలు, వయసు కారణంగా రాజకీయంగా క్రియిశీలకంగా దూరమయ్యారని కూడా చర్చ జరుగుతోంది.

కెసిఆర్ మౌనం ఆయన చేతకాని తనం అని కాంగ్రెస్ విమర్శిస్తోంది. నిజం చెప్పాలంటే ఆయన ఒకప్పుడు తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన నాయకుడు, ఇప్పుడు తన కుటుంబాన్ని కూడా నియంత్రించలేకపోతున్నారు. ఇది ఆయన నాయకత్వ లోపాన్ని సూచిస్తుందనే విమర్శ ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

ఈ కుమ్ములాటలతో బీఆర్ఎస్ పార్టీకి భారీ నష్టం వాటిల్లింది. పార్టీలో విభజన, క్యాడర్లో కాస్తంత అయోమయం, ఆపార్టీ ఓటు బ్యాంక్ లో చీలికలు జరుగుతాయి అని చెప్పవచ్చు. కవిత కొత్త పార్టీతో వచ్చి, బీఆర్ఎస్ ఓట్లను కొంతమేరకు ప్రభావితం చేస్తారు. కానీ కవితకు కూడా లాభం జరుగుతుందని అనేది అనుమానాస్పదం. ఆమె రాజకీయ భవిష్యత్తు పై అనిశ్చితం.ఏర్పడవచ్చు.

ఈ వ్యవహారంలో ప్రధాన లాభపడేది కాంగ్రెస్ పార్టీ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ డ్రామాను విమర్శిస్తూ, కెసిఆర్ కుటుంబం రూ.1 లక్ష కోట్లు దోచుకుని, ఇప్పుడు ఒకరినొకరు విమర్శలు చేసుకుంటున్నారు అని అన్నారు.బీజేపీ పార్టీ కూడా కొంత శాతం లాభపడుతుంది. మొత్తంగా, ఈ ఫ్యామిలీ డ్రామా తెలంగాణలో ప్రతిపక్షాన్ని బలహీనం చేసి, అధికార పార్టీకి బలాన్ని ఇస్తుంది.

ఈ వ్యవహారం పార్టీలు కుటుంబ ఆధిపత్యానికి బలి అవుతున్నాయని అని నిరూపించేలా సమాజానికి చూపిస్తుంది. బీఆర్ఎస్ పార్టీ ఒకప్పుడు తెలంగాణ ఆకాంక్షల ప్రతిరూపం, ఇప్పుడు కుటుంబ వివాదాల్లో చిక్కుకుని ప్రజల సొమ్మును దిగమింగిన పార్టీ అనే ముద్ర వేసుకుంటూ ఉంది. కెసిఆర్ మౌనం వీడి, పార్టీని పునర్నిర్మాణం చేయకపోతే, ఇది పార్టీ ముగింపుకు దారితీస్తుంది అని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

ఈ దశలో తెలంగాణ ప్రజల మదిలో కుటుంబ రాజకీయాలు రాష్ట్ర భవిష్యత్తును ఎంతవరకు ప్రభావితం చేస్తాయి అనేది తేటతెల్లం కావడంతో,ఇదే మార్పుకు అసలైన సమయం అనే ఆలోచనలు తలెత్తుతున్నాయి.

### జన గణనకు

# నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి...



కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం 30 రోజులపాటు ఈ పక్రియను నిర్వహించనుంది. హౌస్ లిస్టింగ్‌లో భాగంగా అన్ని రకాల ఇళ్లు, నివాసాలు, భవనాలు, నిర్మాణాల వివరాలను సేకరించనున్నారు. దేశంలో ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 2021లో ఈ జనగణన పక్రియను నిర్వహించాల్సి ఉంది. కానీ కొవిడ్ కారణంగా ఈ పక్రియను వాయిదా వేశారు. తాజాగా ఈ జనన గణన పక్రియను నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. అయితే ఈ పక్రియను రెండు దశల్లో నిర్వహించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. తొలి దశలో ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జరగనుంది. ఇక రెండో దశలో జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది అంటే 2027 ఫిబ్రవరి నుంచి మార్చి ఒకటవ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ జనాభా లెక్కలు పూర్తిగా డిజిటల్ రూపంలో చేయనుంది. ఈ జనగణనతో పాటే కులగణనను సైతం చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో కులగణన పక్రియను చేపట్టి పూర్తి చేసింది. దీనిని ఆధారంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపడుతుందంటూ మోదీ ప్రభుత్వంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ విమర్శలు సంధిస్తున్న సంగతి తెలిసిందే.

# హైదరాబాద్ వద్దు... సైబరాబాద్ ముద్దు

### సైబరాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### కదం తొక్కిన గులాబీ శ్రేణులు

### నిరసన దీక్షా శిబిరాన్ని భగ్నం చేసిన పోలీసులు...

రాజేంద్రనగర్, జనవరి 8 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లను హైదరాబాద్ కార్పొరేషన్ లో విలీనం చేయకూడదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ లను హైదరాబాదులో కలపటాన్ని వ్యతిరేకిస్తూ ఆరాంఘర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. నిరాహార దీక్షలు చేసేందుకు అనుమతులు లేవంటూ పోలీసులు దీక్షను భగ్నం చేశారు. దీంతో ఆరాంఘర్ చౌరస్తా లో హైదరాబాద్ వద్దు సైబరాబాద్ ముద్దు అనే నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా నిరసన దీక్షలో పాల్గొన్న పి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... ఒక వర్గానికి అనుకూలంగా కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం సరికాదన్నారు. రాజేంద్రనగర్ అత్తాపూర్ సర్కిలను హైదరాబాద్ కార్పొరేషన్ లో కలపడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాదులో రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిలను కలపడం ద్వారా అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోతుందన్నారు. హైదరాబాద్ కార్పొరేషన్ లో కలపడం ద్వారా రాజేంద్రనగర్ అస్తిత్వం కోల్పోతుందన్నారు. టాక్స్ లు మనం కట్టాలి అభివృద్ధి మరో వర్గం వారు చేసుకుంటారని గుర్తు చేశారు. రాజేంద్రనగర్ శంషాబాద్ మహేశ్వరం శేర్లింగంపల్లి జోన్ లతో కూడిన సైబరాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ సమస్యపై ఎందుకు నోరు విప్పడం లేదని పెద్దవా చేశారు.రాజేంద్రనగర్ సర్కిల్ హైదరాబాదులో కలపాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనకకు తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎమ్మెల్యే కు సూచించారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా పాలన సాగించాలని ప్రభుత్వం తక్షణమే తమ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిర్ణయం వెనకకు తీసుకునేంతవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్, డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, ఎస్. వెంకటేష్, జహీరుద్దీన్, ముక్రం ఖాన్, వనం శ్రీరామ్ రెడ్డి, రావుల జంగయ్య, కోలన్ సుభాష్ రెడ్డి, సదాల వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగని సురేష్, బద్దం శ్రీకాంత్ రెడ్డి, రాము యాదవ్, రాజేష్ యాదవ్, చిరంజీవి, మైసిరెడ్డి, జీవన్ దాస్, లక్ష్మి రాజ్, సరిత, అప్పారెడ్డి ముకేష్, దుర్గేష్, గుమ్మడి కుమార్, సూర్యం శ్రీ వర్ధన్ రెడ్డి కొంపల్లి జగదీష్ పుప్పాల లక్ష్మణ్, చిత్తారి, ఆహమ్మద్ పటేల్, సునీల్, గోపాల్ నాయక్, మైసి రెడ్డి, గౌతమ్, సుమన్, నయీమ్, తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్ష ల సందర్భంగా మాట్లాడుతున్న బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి



వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వర్సిటీలో వెలుగులోకి వచ్చిన ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారం

### విచారణకి ఆదేశం..నలుగురు వర్సిటీ సిబ్బంది సస్పెన్షన్..

### సుమారు 35మంది ఇన్ సర్వీస్ బీఎస్సీ అగ్రికల్చర్ అభ్యర్థుల డిస్మిస్

రాజేంద్రనగర్, జనవరి 8 (ప్రభాత ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మూడవ సంవత్సరం బీఎస్సీ(అగ్రికల్చర్)కోర్సు చదువుతున్న సుమారు 35మంది ఇన్ సర్వీస్ అభ్యర్థుల ప్రవేశాలను రద్దు చేసి,వారిని తిరిగి వ్యవసాయశాఖకి పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య,ఇతర అధికారులతో కలసి జగిత్యాల వ్యవసాయ కళాశాలని సందర్శించారు.వివిధ రకాల రికార్డుల పరిశీలన,సీసీ ఫుటేజ్ ల ఆధారంగా సెమిస్టర్ ఫైనల్ పరీక్షల ప్రశ్న పత్రాలు లీకు అవుతున్నట్లు అనుమానించారు..ఈ అంశాన్ని సమగ్రంగా విచారణ చేసేందుకు ముగ్గురు అధికారులతో కమిటీని నియమించారు.ఈ కమిటీ అన్ని కోణాల నుంచి విచారణ నిర్వహించింది. వ్యవసాయశాఖలో ఏఈఓలుగా పని చేస్తూ వ్యవసాయ వర్సిటీలో ఇన్ సర్వీస్ కోటాలో 3వ ఏడాది బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న సుమారు 35మంది అభ్యర్థులు ఒక పథకం ప్రకారం సెమిస్టర్ ఫైనల్ పరీక్షల ప్రశ్న పత్రాలను వర్సిటీ సిబ్బంది సహకారంతో లీకు చేసి వాట్సాప్ గ్రూప్ లలో ఇతర వ్యవసాయ కళాశాలల విద్యార్థులకి పంపుతున్నారనీ,ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారిందని తేల్చారు. ఒక పథకం ప్రకారం కొన్నేళ్లుగా ఈ వ్యవహారం జరుగుతోందని నిర్ధారించారు.వర్సిటీ ఈ అంశాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తూ ఒక ఉన్నతాధికారి సహా నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా వ్యవసాయశాఖ నుంచి ఇన్ సర్వీస్ కోటా లో వచ్చిన సుమారు 35మందిని డిస్మిస్ చేస్తూ వారిని వ్యవసాయశాఖకి తిరిగి పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**ప్రక్షాళనే తదుపరి కర్తవ్యం.. ఉపకులపతి**

2014 నుంచి 2024 వరకూ పూర్తి స్థాయిలో విశ్వ విద్యాలయంలో ఉన్నత అధికారులు లేకపోవడంతో ఎన్నో అవకతవకలు జరిగాయని,ప్రశ్న పత్రాల లీకేజీ కుంభకోణం అందులో ఒకటనీ ఉపకులపతి అల్దాస్ జానయ్య పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో వెంటనే ప్రక్షాళన మొదలు పెట్టి బాధ్యులైన వారిని సస్పెండ్ చేశామని వివరించారు.అవసరం అయితే సైబర్ నేరాల విభాగానికి ఫిర్యాదు చేసి సమగ్ర విచారణ చేయాలని కోరతామన్నారు.ఈ అంశానికి సంబంధం ఉన్నవారిని వదిలి పెట్టబోమని,కఠిన చర్యలు తీసుకుంటామని,భవిష్యత్ లో ఇటువంటివి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని ఉప కులపతి అల్దాస్ జానయ్య స్పష్టం చేశారు.అదే విధంగా ప్రస్తుత పరీక్షల విధానాన్ని సమగ్రంగా సమీక్షించి ఆధునిక టెక్నాలజీ సాయంతో అవసరం అయిన సంస్కరణలు తీసుకొని వచ్చి వ్యవసాయ విద్య లో నాణ్యతా ప్రమాణాలు పెంచుతామని అల్దాస్ జానయ్య ప్రకటించారు.



## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

### శిశు సంక్షేమ కోఆర్డినేటర్ శివలీల

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 8(ప్రభాత ఉదయం) బాల్య వివాహల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని 1098 చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ శివలీల అన్నారు. గురువారం కేటిదొడ్డి మండలం నందిన్నె జడ్పీహెచ్ఎస్ లో మహిళా, శిశు సంక్షేమ శాఖ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలు మరియు బాలల సంక్షేమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ శివలీల మాట్లాడుతూ బాలల సంక్షేమం కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అను టోల్ ఫ్రీ నెంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుందని, 24 గంటలు సేవలు అందించే ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ అని అన్నారు. పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలని ఆకాంక్షించారు. ఎక్కడైనా బాల్య వివాహాలకి సంబంధించి సమాచారం తెలిసినట్లుయితే 1098 ద్వారా సమాచారం అందించాలని చెప్పారు బాల కార్మికులు గా ఎవరైనా పనిచేస్తున్న కూడా ఆ పిల్లలను రిస్క్యూ చేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరచడం జరుగుతుందన్నారు. బాల కార్మిక నిషేధ చట్ట ప్రకారం పనిలో ఉంచుకున్న యజమాని మరియు తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుధారాణి, పద్మ, హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.



అల్వాల్ సాయిబాబా మందిరంలో పూజలో పాల్గొన్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

## ఆలయాల్లో భక్తి భావం పెంపొందించుకోవాలి: శాంతి శ్రీనివాసరెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 08 ( ప్రభాత ఉదయం ):- దేవాలయంలో పూజలు చేయడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం అల్వాల్ డివిజన్ రాంనగర్ కాలనీ లోని సాయిబాబా ఆలయం లో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు..ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం మొదటి గురువారం సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టామని ఆలయ నిర్వాహకులు వేణుగోపాల్ గోపాల్ చెప్పారన్నారు. అల్వాల్ లోని అఖిల్ మెడికల్ జనరల్ స్టోర్ వారి నూతన సంవత్సరం డైరీ లను అతిథులకు అందచరని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు వేణు గోపాల్ (బబ్లూ), తోట దశమంత్ రెడ్డి, అడ్వకేట్ రవీందర్ రెడ్డి, మల్లుం కార్ శంకర్ , హరి కృష్ణా రెడ్డి, సురేందర్ రెడ్డి, విజయ లక్ష్మి స్థానికులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ జోన్ హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి

### రాజేంద్రనగర్ జోన్ డీసీపీ గా ఎస్ శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

### -రాజేంద్రనగర్ జోన్ లోకి రాజేంద్రనగర్, చాంద్రాయణగుట్ట, ఫలక్ నుమా ఏసీపీ డివిజన్లు

బుద్వేల్, జనవరి 8 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ జోన్ డీసీపీ గా ఎస్ శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాజేంద్రనగర్ డీసీపీ గా పనిచేస్తున్న యోగేశ్ గౌతమ్ చేవెళ్ల జోన్ డీసీపీ గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో ట్రాన్స్కో లో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా పనిచేస్తున్న ఎస్ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. రాజేంద్రనగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్ ను రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ తో పాటు రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు మర్యాదపూర్వకంగా కలిసారు.



రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ ను కలసి మొక్కను బహుకరిస్తున్న రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్

**ఇక మీదట హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి రాజేంద్రనగర్ :**

ఇప్పటి వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్నటువంటి రాజేంద్రనగర్ జోన్ డీసీపీ పరిధి ఇక నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి రానుంది. గురువారం నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ క్రింద తాము పనిచేయాల్సి ఉంటుందని రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ తెలిపారు.

**రాజేంద్రనగర్ జోన్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలు**


రాజేంద్రనగర్ ఏసీపీ పరిధిలోని రాజేంద్రనగర్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్ లతో పాటు ఫలక్నుమా ఏసీపీ పరిధిలోని బహదూర్పుర, ఫలక్నుమా, కామాటిపుర. కాలపత్తర్ పోలీస్ స్టేషన్లు, చాంద్రాయణగుట్ట ఏసీపీ పరిధిలోని మైలార్దేవుపల్లి, బండ్లగూడ, చాంద్రాయణగుట్ట, కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలు రాజేంద్రనగర్ జోన్ పరిధిలోకి రానున్నాయి.



నాచారం డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన బండారి లక్ష్మారెడ్డి.

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా:ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (నాచారం డివిజన్ ) జనవరి 08( ప్రభాత ఉదయం): ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నాచారంలో 86 లక్షల రూపాయల నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పోరేటర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. 33 లక్షల రూపాయల వ్యాయంతో సాయి నగర్ చౌరస్తా లో కాంక్రీట్ పలాజో ఈస్ట్ గేట్, సాయి నగర్ కమ్యూనిటీ హాల్ వరకు నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణాన చేపట్టారు.53 లక్షల రూపాయల వ్యయంతో రాఘవేంద్ర నగర్ లోని వీధి నెంబర్3, 4, 5, 7 లలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డ్రైనేజీ పనులు పూర్తిచేసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని చెప్పారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ లను సాయి నగర్, రాఘవేంద్ర నగర్ ప్రజలు కాలనీల అభివృద్ధికి పాటుపడిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రమేష్ బాబు, డి ఈ ఉమామహేశ్వరి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రక్త దానం చేస్తున్న సదాల రాజశేఖర్ రెడ్డి

## బి నెగిటివ్ రక్తాన్ని దానం చేసిన సదాల రాజశేఖర్ రెడ్డి

రాజేంద్రనగర్, జనవరి 8 (ప్రభాత ఉదయం) : శివరాంపల్లి లో గల తలసేమియ సికిల్ సెల్ సొసైటీ లో అత్యంత అరుదైన బి-నెగిటివ్ రక్తాన్ని శివరాంపల్లి కి చెందిన సదాల రాజశేఖర్ రెడ్డి గురువారం దానం చేశారు. తలసేమియ సికిల్ సెల్ సొసైటీ లో బి-నెగిటివ్ రక్తం కావాలని కోరగా స్పందించిన సదాల రాజేశేఖర్ రెడ్డి తనది బి నెగిటివ్ కావడంతో ముందుకు వచ్చి దానం చేయడం జరిగింది.




విద్యుత్ సమస్యలపై అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## విద్యుత్తు అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### మెరుగైన విద్యుత్ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం: ఎస్ ఈ శ్రీరామ్మోహ న్

రాజేంద్రనగర్, జనవరి 8(ప్రభాత ఉదయం) ప్రజలు విద్యుత్ సమస్యలు ఎదుర్కొనకుండ క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అధికారులకు సూచించారు. గురువారం విద్యుత్ శాఖ అధికారులు చేపడుతున్న ప్రజా బాటలో భాగంగా రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిలు మైలార్ దేవుపల్లి, కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గల ప్రగతి నగర్, బృందావన్ కాలనీ, వినాయక్ నగర్, దుర్గా నగర్ లలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఇస్తున్న విద్యుత్తు రాయితీలను ప్రజలకు సక్రమంగా అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా బాటలో ప్రజల నుంచి స్వీకరించిన క్షేత్రస్థాయి సమస్యలను అధికారులు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ప్రజల నుంచి స్వీకరించిన విద్యుత్ సమస్యలను అంచనాలు రూపొందించి అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తారని ఎస్ ఈ శ్రీరామ్మోహన్ తెలిపారు. రాబోయే వేసవి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. రాజేంద్రనగర్ విద్యుత్ సబ్డివిషన్ పరిధిలో 11 33/11 కేవీ సబ్-స్టేషన్లు , 24 33 కేవీ లైన్లు , 33 పవర్ ట్రాన్స్ఫార్మర్లు, 69 11 కేవీ లైన్లు , 315 పంపిణీ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఈశ్వర్ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీనివాస్, ప్రవీణ్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజ అత్యంత ప్రమాదకరం.. ప్రజలు ఉపయోగించవద్దు

### చేయూత ఫౌండేషన్ చైర్మన్. డా,యన్.టి.రమణ



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 7 (ప్రభాత ఉదయం) చైనా మంజ అత్యంత ప్రమాదకరం ప్రజలు ఉపయోగించవద్దనితెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కో ఆర్డినేటర్ డా అమృత్ కుమార్, చేయూత ఫౌండేషన్ చైర్మన్. డా,యన్.టి.రమణ అన్నారు. గురువారం నేరడిగొండ మండలం కేంద్రం లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, శ్రీ సరస్వతి శిశు మందిర్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కో ఆర్డినేటర్.డా అమృత్ కుమార్, చేయూత ఫౌండేషన్ చైర్మన్. డా,యన్.టి.రమణ మాట్లాడుతూ... గాలిపటాల పండుగల సమయంలో విస్తృతంగా ఉపయోగిస్తున్న చైనా మంజ దారం ప్రజల ప్రాణాలకు తీవ్రమైన ముప్పుగా మారుతోందని, చైనా మంజలో గ్లాస్ పౌడర్, నైలాన్ దారం వంటివి ఉపయోగించడం వల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్రంగా గాయపడుతున్నారు. పక్షులు, జంతువులు మృతి చెందుతున్నాయి చిన్న పిల్లలు, యువత ప్రాణాపాయ పరిస్థితుల్లోకి వెళ్లుతున్నారు ప్రత్యేకంగా రోడ్లపై వేగంగా ప్రయాణించే వాహనదారుల మెడ, చేతులు, ముఖానికి తీవ్ర గాయాలు కలుగుతున్న ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజ తయారీ, విక్రయాలు, వినియోగం నిషేధించాలి స్థానిక యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. డా. అమృత్ కుమార్ మాట్లాడుతూ... తల్లిదండ్రులు పిల్లలను చైనా మంజకు దూరంగా ఉంచాలి పర్యావరణహితమైన కాటన్ మంజ మాత్రమే ఉపయోగించాలి అని విజ్ఞప్తి చేసారు ప్రజల ప్రాణరక్షణే లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని హ్యూమన్ రైట్స్ సంస్థలు & చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.చైనా మంజను నిరోధించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి కారణం కావొచ్చన్నారు.. ఈ కార్యక్రమం లో నేరగొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, శ్రీ సరస్వతి శిశుమందిర్ ప్రధానోపాధ్యాయురాలు మీనా ,ఉపధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## చాగంటి రాములు మృతి సిపిఎంకు తీరని లోటు

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 08(ప్రభాత ఉదయం): జిల్లా లోని రఘునాథపల్లి మండలం, కుర్చపల్లి గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు చాగంటి రాములు మరణం సిపిఎం గ్రామ పార్టీకి తీరని లోటు అని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. అతని మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. :మండలం లోని కుర్చపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు చాగంటి రాములు అనారోగ్యంతో మరణించగా అతని భౌతికకాయంపై రెడ్ క్లాత్ ఎర్రజెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ చాగంటి రాములు ఉన్నంతకాలం పార్టీ నీతి నిజాయితీలు కట్టుబడి పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన అనేక పోరాటాలలో కార్యక్రమం లో పాల్గొనే వాడని, నిజాయితీగా పని చేసాన్నారు. ఈ రోజుల్లో రోజుకో పార్టీ పూటకో జెండా పడుతున్న రోజుల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగ కుండా నీతి నిజాయితీ కట్టుబడి తను నమ్మిన సిపిఎం ఎర్రజెండాను వదలకుండా పార్టీ కోసం పనిచేశారన్నారు. రాములు ఆశయాల సాధనకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, గ్రామ కార్యదర్శి కాసాని పుల్లయ్య, మండల కమిటీ సభ్యులు మంచాల మల్లేష్, గ్రామ నాయకులు కాసాని వెంకటయ్య, తోటకూరి భూపాల్, మంచాల తిరుమాల్, తోటకూరి యాకయ్య, చింతల కొమురయ్య, రావుల ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



పామాపురం, అప్పరాల ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం సందర్శించన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

## యూరియా విక్రయ కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 8(ప్రభాత ఉదయం) యూరియా విక్రయ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పామాపురం, అప్పరాల ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం సందర్శించి యూరియా విక్రయ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... యూరియా పంపిణీ చేసే ప్రతి విక్రయ కేంద్రం వద్ద అక్కడికి వచ్చే రైతుల కోసం షామియానాతో పాటు కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులను ఎక్కువ సేపు వేచి ఉంచనీయకుండా త్వరగా వారికి కావాల్సిన యూరియా ఇచ్చి పంపే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులకు యూరియావిక్రయించినప్పుడు సంబంధిత రిజిస్టర్లలో వారి పాస్ బుక్ వివరాలతో పాటు, ఎంత విక్రయిస్తున్నారనే సమాచారాన్ని కూడా నమోదు చేయాలన్నారు. ఆధార్ కార్డు, పాస్ పుస్తకం ఆధారంగా పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి యూరియా సేల్ పాయింట్ వద్ద వ్యవసాయ శాఖ తరపున తప్పనిసరిగా ఒక ఏఈఓ ను కేటాయించి పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి యూరియా విక్రయ కేంద్రాల వద్ద అక్కడ యూరియా నిల్వకు సంబంధించిన బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.దాంతోపాటుగా సమీపంలోని ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాలలో ఎక్కడ ఎంత స్టాకు ఉందని వివరాలను కూడా బోర్డుపై ఏర్పాటు చేయాలన్నారు.



## ఘనంగా శ్రీగిరి సుధాకర్ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి, జనవరి 8 (ప్రభాత ఉదయం) తెలంగాణ ఉద్యమకారులు, ప్రముఖ రాజకీయ, వ్యాపారవేత్త శ్రీగిరి సుధాకర్ రావు పుట్టినరోజును పురస్కరించుకొని అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కాలనీ వాసుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుధాకర్ రావు పుట్టినరోజు సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్, శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరేక పూడి గాంధీలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్, శేర్లింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరేక పూడి గాంధీ మాట్లాడుతూ రాజకీయంగాను, వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందుతూ పలువురికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఆనందదాయకమని అన్నారు. అలాగే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జీవనాధారం ఉంటే సంబరం... సంబరం అంటే పండుగ

### ప్రతి ఒక్క మహిళ స్వశక్తితో ఎదగాలి

### అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్

**కూకట్ పల్లి, జనవరి 8 (ప్రభాత ఉదయం)**



మహిళలందరూ స్వశక్తితో ఎదుగుతూ రాజకీయ రంగంలో ముందుండాలని అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీ లో నివసించే శివలీల అనే పేదింటి ఆడ బిడ్డకు పూల వ్యాపారం చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ సంక్రాంతి పండుగ సందర్భంగా రూ.5000 వేల రూపాయల చెక్కులను శివలీలకు అందించారు. ఈ సందర్భంగా అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ చిరు వ్యాపారమైనా చేసుకుంటూ తమ స్వశక్తి తో ముందుకెళ్లాలని కోరారు. మహిళల కోసం తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు.

## ప్రజాబాటలో ప్రజల నుంచి స్వీకరించిన విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

### సమస్యలపై అధికారులకు స్థానిక ప్రజల వినతిపత్రం



కూకట్ పల్లి, జనవరి 8 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ ప్రగతి నగర్ లో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బస్తీ బాటలో భాగంగా విద్యుత్ అధికారులు డిఈ, ఏడి, ఏఈ గురువారం పర్యటించారు. ఇందులో భాగంగా ప్రగతి నగర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై అధికారులకు వివరించారు. కొత్త వీధి స్తంభాలు, కొత్త ట్రాన్స్ఫారం కొరకు వినతి పత్రం అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో వెల్ఫేర్ అధ్యక్షులు భూమల అశోక్, ప్రధాన కార్యదర్శి జిట్టా సునీల్ కుమార్ యాదవ్, సభ్యులు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




విద్యుత్ ప్రజా బాటలో సర్పంచ్ రామకృష్ణ

## నెల్లుట్ల గ్రామంలో విద్యుత్ ప్రజా బాట

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 08(ప్రభాత ఉదయం): జిల్లా లోని లింగాలఘనపూర్ మండలం, నెల్లుట్ల గ్రామంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు గ్రామ సర్పంచ్ నర్సింగ్ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల ఎడిఈ అనిల్, లింగాల గణపురం ఎఈ శంకరయ్య గ్రామంలో సమస్యలు లూఫ్ లైన్స్ సరిచేయాలని మిడిల్ పోల్స్ వేయాలని డ్యామేజి పోల్స్ తీసివేసి కొత్త పోల్స్ వేయాలని రోడ్డు మధ్యలో ఉన్న పోల్స్ తీసి పక్కకు నాటాలని లో వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని ఎడిఈ, ఎఈ మాట్లాడుతూ త్వరలో ఈ సమస్యలు పరిష్కరిస్తానని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల లైన్మెన్ రజనీకాంత్ రెడ్డి, ఏఎల్ఎం విజయ్ కుమార్ కట్టర్ చంద్రమోహన్, మండల విద్యుత్ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, లింగాల ఘణపురం ఎస్సిసెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, వార్డ్ మెంబర్స్, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ మోటే వీరస్వామి డికొండ రాజు, బంద్రు శ్రీకాంత్, గొరిగే మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




క్యాలెండర్ ఆవిష్కరణ

## భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి కుల బంధువుల క్యాలెండరు ఆవిష్కరణ

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 08(ప్రభాత ఉదయం): జనగామ పట్టణం లో భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి కుల బంధువులు అందరూ కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ గురువారం జరిగింది. పద్మశాలిలు ప్రజలందరూ కూడా ఈ సంవత్సరం ఆనందంగా ఉండాలని ఆశిస్తూ పద్మశాలీలు రాజకీయపరంగా ఇంకా ముందుకు సాగాలని చేనేత కల రంగాన్ని కూడా అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కోరుకుంటూ భక్త మార్కండేయ దేవాలయంలో పూజలు నిర్వహించారు.

## మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ల కోసం భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

### సెర్ప్ సీఈఓ డి. దివ్య ఐ.ఏ.ఎస్



జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 08(ప్రభాత ఉదయం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన భూమి బదలాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సెర్ప్ సీఈఓ డి. దివ్య ఐ.ఏ.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం నాడు హైదరాబాద్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఈఓ దివ్య ఐ.ఏ.ఎస్. ఆమె జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వారితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సోలార్ ప్లాంట్ల పురోగతి, స్థలాల కేటాయింపుపై సమీక్ష జరిపారు.సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించి, నిబంధనల ప్రకారం వెంటనే బదలాయింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు.రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో పనిచేసి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.ఈ ప్లాంట్ల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక బలం చేకూరుతుందని, దీనిని ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్(రెవెన్యూ) డిఆర్డిఓ (జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి), డీపీఎం (జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్), కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు రివ్యూ చేసి.... క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న భూమి వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు.



మాట్లాడుతున్న డిటిఓ శ్రీనివాస్ గౌడ్

## మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే తల్లిదండ్రులను శిక్ష పడుతుంది

### డిటిఓ శ్రీనివాస్ గౌడ్

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 08(ప్రభాత ఉదయం): వాహనాల తనిఖీల సమయంలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే తల్లిదండ్రులను కోర్టుకు పంపించడం జరుగుతుందని జనగామ డిటిఓ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసరోత్సవాలలో భాగంగా గురువారం జనగామ లోని గ్రీన్ వుడ్, సాన్ మారియా స్కూళ్లలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో డిటిఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రీన్ వుడ్ హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు దిశా నిర్దేశాలు జారీ చేసారు. సాన్ మారియా స్కూల్లో మైనర్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ డిటిఓ శ్రీనివాస్ గౌడ్, కానిస్టేబుల్లు వెంకటేష్,సమద్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

## బచ్చన్నపేటలో ఫర్టిలైజర్ షాప్‌లను సందర్శించి

# రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్

**యూరియా కొరత లేదు**

**యాప్ అమలుపై రైతుల సంతృప్తి**

**నిరంతర పర్యవేక్షణ చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి,జనవరి 08(ప్రభాత ఉదయం): జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం బచ్చన్నపేట మండలంలో పర్యటించి, యాసంగి సీజన్‌లో రైతులకు యూరియా ఎరువుల సరఫరా, పంపిణీ పరిస్థితులు, యూరియా బుకింగ్ యాప్ అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్. హాకా గోపాల్ నగర్, పీఏసీఎస్ బచ్చన్నపేట, ఎంజీసీ బచ్చన్నపేట కేంద్రాలను సందర్శించి అక్కడి నిల్వలు, అమ్మకాలు, బుకింగ్ విధానం, రైతులకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్షించారు. గురువారం నాటికి అందుబాటులో ఉన్న ప్రారంభ యూరియా నిల్వలను అధికారులు కలెక్టర్ కి వివరించారు. పీఏసీఎస్ బచ్చన్నపేటలో 1067 బ్యాగులు, ఎంజీసీ బచ్చన్నపేటలో 333 బ్యాగులు, హాకా గోపాల్ నగర్‌లో 444 బ్యాగులు నిల్వలుగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మూడు కేంద్రాలలో ఉన్న రైతులను యూరియా బుకింగ్ యాప్ అమలుపై అభిప్రాయాలను తెలుసుకోగా. యాప్ ద్వారా ముందుగానే బుకింగ్ చేసుకోవడం వల్ల వరుసలో నిలబడాల్సిన అవసరం లేకుండా, సమయం వృథా కాకుండా సులభంగా యూరియా పొందగలుగుతున్నామని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. యాప్ అమలుతో పారదర్శకత పెరిగిందని, అనవసరమైన గందరగోళం తగ్గిందని రైతులు తెలిపారు. అలాగే రైతులు పండిస్తున్న పంటల గురించి కలెక్టర్ అడగగా కోతుల బెడద కారణంగా వేరుశనగ, చిరుధాన్యాలు వంటి ఇతర పంటలను సాగు చేయలేకపోతున్నామని, ప్రధానంగా వరి పంటనే సాగు చేస్తున్నామని ఎక్కువ మంది రైతులు తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు. జనగామ జిల్లాలో యూరియా నిల్వల పరిస్థితిపై కలెక్టర్ కి వ్యవసాయ అధికారులు విపులంగా వివరించారు. ప్రస్తుతం జిల్లాలో రోజుకు సగటున సుమారు 7500 బ్యాగుల యూరియా అమ్మకాలు జరుగుతున్నాయని, యూరియా బుకింగ్ యాప్‌కు రైతుల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని తెలిపారు. యాప్‌లో నమోదవుతున్న బుకింగ్స్ సంఖ్య రైతుల విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోందని పేర్కొన్నారు. కేంద్ర రిజర్వ్ పూల్ (సిఆర్పిలు) నుండి జనగామ జిల్లాకు 2000 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు జరిగిందని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా మార్క్‌ఫెడ్‌కు 29,333 బ్యాగుల యూరియాకు ఇండెంట్ ఇవ్వగా, ఇప్పటికే 12,888 బ్యాగులు జిల్లాకు చేరాయని తెలిపారు. మిగిలిన 16,445 బ్యాగులు ఒక రోజులో జిల్లాకు చేరనున్నాయని పేర్కొన్నారు. అదనంగా బఫర్ స్టాక్‌లో ఉన్న 15,111 బ్యాగులకు ఈ రోజే ఇండెంట్ ఇవ్వగా, అవి శనివారానికి జిల్లాకు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఇదే సమయంలో ప్రైవేట్, మార్క్‌ఫెడ్ ద్వారా మరిన్ని రేకులు జిల్లాకు రానున్నాయని, అందువల్ల జిల్లాలో యూరియా కొరతకు ఎలాంటి అవకాశం లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా కొనసాగాలని, యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో యూరియా అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నందున రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సీ సెల్ చైర్మన్‌గా నియామకంపై కవ్వంపల్లి సత్యనారాయణ కలిసిన డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి



గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 8(ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి చెందిన ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియమితులైన మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణను జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం. రాజీవ్ రెడ్డి "మర్యాదపూర్వకంగా భేటీ అయి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి, ఈ బాధ్యతాయుతమైన పదవిలో ఆయన అనుభవం, నిబద్ధతతో ఎస్సీ వర్గాల అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు మరింత బలం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ సమావేశంలో గద్వాల్ జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, కేడర్‌ను మరింత చురుకుగా చేయడం, ప్రజల సమస్యలపై పార్టీ పాత్ర తదితర అంశాలపై ఇరువురు నేతలు మరియు ఇతర నాయకులు విస్తృతంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సామాజిక న్యాయం, సమానత్వం, వెనుకబడిన వర్గాల సాధికారతకు కట్టుబడి ఉందని, ఈ నియామకం ఆ దిశలో మరో ముఖ్యమైన అడుగని రాజీవ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాలి

**మర్రి మమతా రాజశేఖర్ రెడ్డి**

**ముగ్గుల పోటీలు మహిళల్లో సృజనాత్మక పెంపొందిస్తాయి**

మల్కాజిగిరి, జనవరి 8(ప్రభాత ఉదయం) ముగ్గుల పోటీలు మహిళల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని మర్రి మమతా రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా మర్రి మమతా రాజశేఖర్ రెడ్డి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లోని అనంత సరస్వతి నగర్ , న్యూ శ్రీనగర్ కాలనీలలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతా రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అనంత సరస్వతి నగర్‌లో సీఖ రమ ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో, న్యూ శ్రీనగర్ కాలనీలో చిన్న యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళల రంగవల్లికలను మమతా రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. చక్కటి రంగుల కలయికతో, సృజనాత్మకతను ప్రతిబింబించే ముగ్గులు వేసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆడపడుచులకు బహుమతులు అందజేశారు. అనంతరం అందరికీ హృదయపూర్వక సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, ప్రభాకర్ గౌడ్, చిన్న యాదవ్, ఉపేందర్, నవీన్ యాదవ్, బాబు రావు, జంగా రాజు, శ్రీధర్, పిట్టల శ్రీనివాస్, శ్రీకాంత్, వైశాలి, రమ, కవిత, రజిత, శ్రీవాణి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక కాలనీల వాసులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి వరం లాంటిది

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

మల్కాజ్‌గిరి, జనవరి 8(ప్రభాత ఉదయం) సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి వరము లాంటిదని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన జహీదా బేగం గారికి రూ. 33 వేలు సుమాయా బేగం కి రూ. 24 వేలవిలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా మారిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా తనవంతు కృషి చేస్తానన్నారు.




## నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు దూరం

**బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి**

పటాన్ చెరు జనవరి 8 (ప్రభాత ఉదయం): రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరమవుతాయని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతలను పాటించాలని బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం రవిందర్ రెడ్డి అన్నారు. గురువారం బొల్లారం పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు ఇందులో భాగంగా హనుమాన్ గుడి నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ద్విచక్ర వాహనాలతో రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలను పాటించి ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు దశరథ్, కిష్టారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## గోదావరి ఫేజ్- 2,3 ప్రాజెక్ట్ 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి

**జలమండలి ఎండి అశోక్ రెడ్డి**

**నీటి శుద్ధి కేంద్రాలు,పైప్ లైన్ నిర్మాణంపై ఎండీ అశోక్ రెడ్డి సమీక్ష**

ఖైరతాబాద్, జనవరి 8(ప్రభాత ఉదయం) గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్-2,3 ప్రాజెక్ట్ పనులను డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డీ అధికారులను ఆదేశించారు. గురువారం ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో ఎండీ అశోక్ రెడ్డి ఈ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల అదనపు నీటిని తరలించడానికి, మూసీ పునరుజ్జీవనంకోసం జంట జలాశయాలను గోదావరి నీటితో నింపడానికి రూ. 7,360 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణ పనులు జలమండలి చేపట్టిందన్నారు. గురువారం ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఉన్నతాది



## ఖాజీపల్లిలో ఉచిత మంచినీరు, సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన జికెవై సేవా సమితి

పటాన్ చెరు, జనవరి 8 (ప్రభాత ఉదయం): ఖాజీపల్లి జీఎంఆర్ కాలనీలో గురువారం నేను సైతం కార్యక్రమంలో భాగంగా జికెవై సేవా సమితి ఉచిత మంచినీటి సరఫరా,సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. గండి కుమార్ యాదవ్ సొంత నిధులతో బస్తీ వాసుల కొరకు చేపట్టిన ఉచిత మంచి నీటి పంపిణి వాటర్ ట్యాంకర్ మరియు సీసీ కెమెరాలను జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఖాజీపల్లి గ్రామ పెద్దలు మరియు యువనాయకులు తాజా మాజీ సర్పంచులు సత్యనారాయణ,ఆకుల నవీన్,గద్దె నర్సింహా,మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్,సీనియర్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## జిన్నారం గడ్డపోతారం మున్సిపాలిటీపై కాషాయం జెండా ఎగురవేస్తాం

**ఎంపి రఘునందన్ రావు**

**కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నుండి బిజెపిలోకి చేరికలు**

పటాన్ చెరు, జనవరి 8 (ప్రభాత ఉదయం): రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జిన్నారంలో బిజెపి జెండా ఎగురవేస్తామని మెదక్ ఎంపి రఘునందన్ రావు అన్నారు. జిన్నారం లో గురువారం జరిగిన కార్యక్రమంలో మాదారం గ్రామం నుండి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు టేకుమట్ల ప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తెనుగు రాజు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టేకుమట్ల రాజు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శాఖమూరి సాయి నాథ్ ను కండువా వేసి బిజెపిలోకి ఎంపి రఘునందన్ రావు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ మండల ప్రధాన కార్యదర్శి ఠాకూర్ రమణ సింగ్ మండల ఉపాధ్యక్షులు చెరుకుల మహేష్ యాదవ్ బూత్ అధ్యక్షులు ఠాకూర్ వికాస్ సింగ్ ఠాగూర్ పరశురాం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ఆశయాలను అమలు చేసే దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**

కూకట్ పల్లి, జనవరి 8 (ప్రభాత ఉదయం) ఈనెల 12వ తేదీన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మోతి నగర్‌లో నిర్వహించనున్న స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని, మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర స్వామి నాయకత్వంలో మూసాపేట్ డివిజన్ నాయకులతో కలిసివచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్ నాయకులు, మోతి నగర్ డివిజన్ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమంలో తాను కచ్చితంగా పాల్గొంటానని, స్వామి వివేకానంద ఆశయాలు, భావజాలాన్ని సమాజంలో అమలు చేసే దిశగా అందరం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో హాజరైన ప్రతి ఒక్కరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణకు ఆహ్వానం

# ఎస్టీపీల సివిల్ పనులల్లో వేగం పెంచాలి: జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

## కొత్త ఎస్టీపీల పనులు సమీక్షించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి



ఖైరతాబాద్, జనవరి 8(ప్రభాత ఉదయం) కొత్త సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్ల(ఎస్టీపీల) నిర్మాణ పనులల్లో వేగం పెంచాలని, ఇందుకు తగ్గట్లుగా ప్రణాళికబద్ధంగా పనులు జరగాలని ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. నూతనంగా అమృత్- 2.0 పథకంలో భాగంగా నిర్మించే 39 ఎస్టీపీల నిర్మాణంపై గురువారం ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి ఎస్టీపీ విభాగ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొషన్ ప్రాంతాల్లో ప్రభుత్వం అమృత్- 2.0 పథకంలో భాగంగా రూ.3,849.10 కోట్ల వ్యయంతో మురుగు శుద్ధి కేంద్రాల నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇచ్చింది. రెండు ప్యాకేజీ - 2 కింద నిర్మించనున్న 39 ఎస్టీపీల పురోగతిని ఆయన అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే అనుమతులు లభించిన స్థలాలలో సాయిల్ టెస్టులు పూర్తి చేసి వెంటనే ఎస్టీపీ నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. భూమికి సంబంధించిన సమస్యలు ఉన్న ప్రాంతాల్లో త్వరగా సమస్యలు పరిష్కరించుకొని, అనుమతులు తెచ్చుకునేలా అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని సూచించారు. ప్రతీ ఎస్టీపీకి సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి ఆ పక్షం రోజులు చేయాల్సిన పనులపై చెక్లిస్టు రూపొందించుకొని, కచ్చితంగా పక్షం రోజుల్లో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ చెక్లిస్టు వివరాలు జలమండలి అధికారుల వద్ద, సైట్ ఇంజనీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధుల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. భూవివాదాలు లేకుండా భూమి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఎస్టీపీల నిర్మాణానికి ప్లాన్లను వెంటనే ఖరారు చేయాలని ఆయన ఆదేశించారు. భూవివాదాలు ఉన్న ప్రాంత స్థానిక కలెక్టర్ లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయమని ఎస్టేట్ ఆఫీసర్ కు సూచించారు. భూవివాదాలు ఉన్న ప్రాంత ఎస్టీపీల నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రాంతంలో భూమిని గుర్తించాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే స్థలాభావం వద్ద తక్కువ స్థలంలో ఎక్కువ సామర్థ్యం నిర్మించే అవకాశాలను అవకాశాలను అధ్యనం చేసి దానికి సంబంధించిన టెక్నాలజీని అన్వేషించాలని అధికారులను ఎండీ కోరారు. పనులు మొదలు పెట్టిన మొదలు తుదివరకు ఎస్టీపీ ప్రాజెక్టు నిర్మాణం సంబంధించిన టైం లైన్లను నమోదు చేసి సమర్పించమని అధికారులను ఆదేశించారు. అలాగే వీలైనంత త్వరగా సాయిల్ టెస్టులను కూడా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, సైట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

ఎస్టీపీ ప్రాజెక్టు స్వరూపం:
మొత్తం ఎస్టీపీల సంఖ్య: 39
మొత్తం సామర్థ్యం: 972 ఎమ్మెల్డీలు
వ్యయం రూ.3,849.10 కోట్లు

ఎస్టీపీల నిర్మాణ ప్రాంతం.. సామర్థ్యాలు:
మొత్తం 39 ఎస్టీపీలు అమీన్‌పూర్, తెల్లాపూర్, ఇక్రిసాట్, ఉప్మెబావి, బాచుగూడ, తిమక్క చెరువు, గాంధీ గూడెం, పీర్జాదిగూడ, నాగారం, నర్సింగి (ఓఆర్ఆర్), సాంగం (బాపూఘాట్), హైదర్‌షాహ్‌కోట, ఫతే నగర్, చిత్రాపురి కాలనీ, హైదరాబాదు పబ్లిక్ స్కూల్, మీర్‌పేట్, మసాబ్ చెరువు, కాప్రా, రవిర్యాల్, బొంగులూరు వంటి ప్రాంతాలలో నిర్మాణం.

ప్యాకేజీ:
మొత్తం ఎస్టీపీల సంఖ్య: 16
మొత్తం సామర్థ్యం: 493.50 ఎమ్మెల్డిలు
వ్యయం రూ.1878.55 కోట్లు

ప్యాకేజీ:
మొత్తం ఎస్టీపీల సంఖ్య: 22
మొత్తం సామర్థ్యం: 471.50ఎమ్మెల్డిలు
వ్యయం రూ.1906.44 కోట్లు

మరో ఎస్టీపీ పిపీపీ మోడ్ (పటేల్ చెరువు):
వ్యయం రూ.64.11 కోట్లు
మొత్తం ఎస్టీపీల సంఖ్య: 1



విద్యుత్ ప్రజా బాటలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

# విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

### చేవెళ్ల ఏ డి ఈ సాయి నాథ్ కుమార్

చేవెళ్ల, జనవరి 8(ప్రభాత ఉదయం) ప్రజా బాటలో ప్రజల నుంచి స్వీకరించిన విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని చేవెళ్ల విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ సాయినాథ్ కుమార్ అన్నారు. గురువారం విద్యుత్ శాఖ తలపెట్టినప్రజా బాట కార్యక్రమం లో భాగంగా చేవెళ్ల గ్రామం లోని 100కేవీ ట్రాన్స్ ఫార్మర్ నీ వెంటనే మరమ్మత్తులు చేశారు . విద్యుత్ లోవోల్టేజి సమస్య ఉందని కనకమామిడి మల్లారెడ్డి పిర్యాదు చేయడంతో వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించారు. ఈ కార్యక్రమం లో చేవెళ్ల విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజేందర్ , లైన్ మ్యాన్లు భాస్కర్ రెడ్డి ,సునీల్, పుల్లయ్య ,వీరన్న, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి ,నత్తి కృష్ణారెడ్డి కనకమామిడి మల్లారెడ్డి, జుకన్నగారి లక్ష్మారెడ్డి లు పాల్గిన్నారు.

# అమీన్పూర్, రామచంద్రాపురం కేంద్రాలుగానే బల్దియా సర్కిల్ కార్యకలాపాలు

### అమీన్పూర్, తెల్లాపూర్ పరిధిలో మరో రెండు నూతన డివిజన్లు ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు

### జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు, జనవరి 8 (ప్రభాత ఉదయం): పరిపాల వికేంద్రీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిహెచ్ఎంసి పరిధిలో చేపట్టిన నూతన డివిజన్ల ఏర్పాటులో భాగంగా పటాన్చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్, అమీన్పూర్ పరిధిలో మరో రెండు నూతన డివిజన్లు ఏర్పాటు చేయాలని.. ప్రజల సౌకర్యార్థం పటాన్చెరు, రామచంద్రాపురం కేంద్రాలుగానే సర్కిల్ కార్యకలాపాలు కొనసాగించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం హైదరాబాద్ లోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... దశాబ్దాల చరిత్రతో పాటు నియోజకవర్గ కేంద్రంగా కలిగిన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి పటాన్చెరు సర్కిల్ కార్యాలయాన్ని తెల్లాపూర్కు తరలించడం జరిగిందని.. కార్యాలయాన్ని స్థానికంగానే కొనసాగించాలని, లేనిపక్షంలో ప్రజలతోపాటు పాలనాపరంగా తీవ్ర ఇబ్బందులు నెలకొంటాయని గతంలోనే కమిషనర్ కు విన్నవించడం జరిగిందని తెలిపారు. దీంతోపాటు అమీన్పూర్ కేంద్రంగా నూతనంగా ఏర్పాటు చేసిన సర్కిల్ కార్యాలయాన్ని రామచంద్రపురం కేంద్రంగా కొనసాగించాలని కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. పై రెండు అంశాల పైన కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని. అతి త్వరలో ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు అతి త్వరలో వెలువడనున్నట్లు తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా అమీన్పూర్, బీరంగూడ డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని.. పాత అమీన్పూర్ మండల పరిధిలోని ఎనిమిది గ్రామాలను కలిపి కిష్టారెడ్డిపేట తో ఒక డివిజన్,తెల్లాపూర్ డివిజన్ పరిధిలో మరొక నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని ఆయన కమిషనర్ కు విన్నవించారు. నూతన డివిజన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు కమిషనర్ కర్ణన్ ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు.




# గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ అక్రమాలపై విచారణ జరపాలి: డివిజన్

### కాంగ్రెస్ అధ్యక్షులు బిజ్జ దుర్గ ప్రసాద్

మెహదీపట్నం, జనవరి 8(ప్రభాత ఉదయం) గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో అక్రమాలు, అవినీతి , మౌలిక సదుపాయాల లేమిపై గుడిమల్కాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బిజ్జ దుర్గ ప్రసాద్ఫిర్యాదు చేశారు.గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ , పూల మార్కెట్ లో కమిటీ చైర్మన్, సభ్యులు , ఇన్చార్జ్ కార్యదర్శి కలిసి అక్రమంగా పూల మార్కెట్ లో సుమారు 60 మంది బయటి వ్యక్తులకు కమిషన్ లైసెన్సులు జారీ చేశారని ఫిర్యాదు పత్రములు పేర్కొన్నారు.అసలు స్థలం లేని చోట అక్రమంగా జారీచేయడం జరిగిందని దీని వల్ల మార్కెట్ లో తీవ్రమైన ట్రఫిక్ సమస్య తలెతుతుందన్నారు. దీంతో రైతులు, స్థానిక వ్యాపారులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు.అదేవిధంగా కూరగాయల కూడ 20 అక్రమంగా 0(260) కి విరుద్ధంగా లైసెన్సు ఇవ్వడం జరిగిందని మార్కెట్లో భద్రత, నిర్వహణ, రోడ్లు, స్ట్రీట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలు పూర్తిగా లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అక్రమ లైసెన్సులను వెంటనే రద్దు చేసి సమగ్ర విచారణ జరిపించాలని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని, మార్కెట్లో మౌలిక సదుపాయాలను తక్షణమే మెరుగుపరచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.




# రహదారి భద్రత సామూహిక బాధ్యతే

### కూకట్ పల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు

కూకట్ పల్లి,జనవరి 8 (ప్రభాత ఉదయం) రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ చైతన్యంతో వ్యవహరించాలని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) శ్రీనుబాబు అన్నారు. నిజాంపేటలోని సుశీల్ టీవీఎస్ ప్రాంగణంలో గురువారం రహదారి భద్రత అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ, వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ వంటి అంశాలు రహదారి ప్రమాదాల నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. రహదారి ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. రహదారి భద్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఇది సామూహిక బాధ్యతగా ప్రతి పౌరుడు భావించాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కట్టుదిట్టంగా పాటించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ అరుణపూర్ణ, సుశీల్ టీవీఎస్ నిర్వాహకులు, రవాణాశాఖ ఉప ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

### ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల తో నైపుణ్య విద్య

### తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలి



గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 8(ప్రభాత ఉదయం) ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని గద్వాల శాసనసభ్యులు మండల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం కేటిదొడ్డిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన కేటిదొడ్డి మండల కేంద్రంలో రూ.200 కోట్లతో నూతనంగా నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు అనువైన స్థలాన్ని అధికారులతో కలిసి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారా వేలాది మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తారని దానికి అనుగుణంగా అనువైన స్థలం కోసం చూస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడం ముఖ్యమని, ఇందులో భాగంగా మౌలిక వసతులు, ప్రభుత్వం ఆలోచనతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌలిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందన్నారు. క్రీడలు ఆడేందుకు వీలుగా విశాలమైన మైదానాలు, కోర్టుల ఏర్పాటుకు అనువైన స్థలంతో ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందని, త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, తహసీల్దార్ హరికృష్ణ, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, కేటిదొడ్డి సర్పంచ్ నారాయణ, నాయకులు రమేష్ నాయుడు, విక్రమ్ సింహారెడ్డి, మండలాధ్యక్షుడు ఉరుకుందు, ఆంజనేయులు, మల్లేష్ గౌడ్, అధికారులు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608